


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 156 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 10 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :156 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 10 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



తొలి ఎన్నికల బరిలో విజయ్..

## రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!

- చెన్నైలోని విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలపై విజయ్ గురి
- పట్టణ, ప్రాంతీయ ఓటర్లను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహం
- రెండు స్థానాల్లోనూ అధికార డీఎంకేతోనే విజయ్ ప్రధాన పోటీ

- మిగతా 2లో...

# అమెరికాతో ఉద్రిక్తతలు..

## 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్

- 37 ఏళ్లలో తొలిసారి ఎయిర్‌ఫోర్స్ సమావేశానికి గైర్హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ
- అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఈ అనూహ్య పరిణామం
- గల్ఫ్ ప్రాంతంలో భారీగా సైనిక బలగాలను మోహరిస్తున్న అమెరికా
- అమెరికా దాడి చేస్తే యుద్ధం తప్పదని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు

- మిగతా 2లో...



# ఉత్పత్తులకు బ్రాండింగ్, నాణ్యతే ముఖ్యం

- స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీనికి అవసరమైన నిధులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) సమకూరుస్తుందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పేరుకుపోయిన చెత్తను (లెగసీ వేస్ట్) వేగంగా తొలగించాలని స్పష్టం చేశారు.

**50శాతం పచ్చదనమే లక్ష్యం**

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఉగాది నుంచి పాఠశాలల్లో దేశీయ వృక్ష జాతుల పెంపకంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తీరప్రాంత కోత నివారణకు ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టును అభినందించిన సీఎం, కోతను అరికట్టడంతో పాటు రైతులకు ఆదాయం అందించేలా ఆర్కిడ్స్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.



## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు.. అయినా జైలుకే!

- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి

- మిగతా 2లో...



స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి

## విపక్షాల ప్లాన్..

ముదురుతున్న లోక్‌సభ వివాదం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన విపక్షాలు
- ప్రధానిపై దాడి జరగొచ్చన్న స్పీకర్ వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌తో మరింత పెరిగిన రాజకీయ వేడి

2లో...

పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్రమవుతున్న విభేదాల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస



'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై

## విద్యార్థులకు మోదీ పాఠాలు

- వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
- అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమేనని సూచన
- విజయానికి క్రమశిక్షణే పునాది అని విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ
- 'పరీక్షా పే చర్చ'లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ

- మిగతా 2లో...

పంజాబ్ సీఎం విదేశీ పర్యటనకు

## అనుమతినివ్వని కేంద్రం

- వివాదంగా మారిన పొలిటికల్ క్లియరెన్స్ నిబంధన
- సీఎంల ఫారిన్ టూర్లకు విదేశాంగ శాఖ అనుమతి తప్పనిసరి
- కక్ష సాధింపు చర్యలంటూ కేంద్రంపై ఆప్ మండిపాటు

పెన్ పవర్ డెస్క్:పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విదేశీ పర్యటనపై కేంద్ర ప్రభుత్వం మరోసారి నీళ్లు చల్లింది. యూరప్ లో పర్యటించేందుకు మాన్ విదేశాంగ శాఖ అనుమతి కోరగా తిరస్కరించింది. దీంతో ముఖ్యమంత్రి మాన్

- మిగతా 2లో...





## ఎంఐఎం మద్దతు లేకుండా కాంగ్రెస్ గెలిచిందా?


- రెడ్లు అయినా, రావులు అయినా తమ దగ్గరకు రావాల్సిందే అన్న ఒవైసీ
- మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపుతామని వ్యాఖ్య
- ముఖ్యమంత్రులే తమ దగ్గరకు రావాలన్న ఒవైసీ

పెన్ పవర్ డెస్క్: రెడ్లు అయినా, రావులు అయినా తమ దగ్గరకు రావాల్సిందేనని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రుల దగ్గరకు తాము వెళ్లమని, వాళ్లే తమ దగ్గరకు రావాలని అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎంఐఎం మద్దతు లేకుండానే కాంగ్రెస్ గెలిచిందా?

- మిగతా 2లో...

ఏపీలో నియోజకవర్గాలకు ర్యాంకులు..

## ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు..



- ఏపీలో 175 నియోజకవర్గాల పనితీరుపై ప్రభుత్వ ర్యాంకులు
- 93 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం
- రెండో స్థానంలో నిలిచిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక
- AG గ్రేడులో 21, A గ్రేడులో 153, B గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం
- ఎమ్మెల్యేల పనితీరు, పథకాల అమలు ఆధారంగా ర్యాంకుల కేటాయింపు

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# సుప్రీం తీర్పు: టీచర్స్‌పై ప్రభావం

2011 కంటే ముందు ఉపాధ్యాయులుగా చేరిన వారికి రెండు సంవత్సరాల లోపు టెట్ పరీక్షను ఉత్తీర్ణత సాధించాలని లేకుంటే ఉద్యోగాన్ని వదులుకోవాల్సి వస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. తెలంగాణ లోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, ఎయిడెడ్, ఇతర పాఠశాలలలో పనిచేసే టీచర్స్ ఎలిజిబుల్ టెస్ట్ (టెట్)తో భయాందోళనకు గురవుతున్నారు. సుప్రీంకోర్టు 31 ఆగస్టు, 2025 న ప్రతి ఒక్క టీచర్ టెట్ ఉత్తీర్ణత సాధించాలని లేదా ఉద్యోగం వదులుకోవాల్సి వస్తుందని ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన విధానం అనుసరిస్తుందో అని టీచర్స్ ఎదురుచూస్తున్నారు. 2009లో విద్యా కమిషన్ వచ్చిన తర్వాత 2010 నుండి టెట్ అమలులోకి వచ్చింది. టెట్ అమలులోకి వచ్చిన తరువాత 2012, 2017, 2024 మూడుసార్లు టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరిగింది. టెట్ వారికి అమలులోకి వచ్చింది. అంతకు ముందు జరిగిన టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో టెట్ అమలులో లేదు. సుప్రీంకోర్టు తీర్పులో ఐదు సంవత్సరాల లోపు పదవీ విరమణకు దగ్గర ఉన్న వాళ్ళకు మినహాయింపు ఇచ్చారు. 1996 నుండి టీచర్స్‌గా ఉన్న వాళ్ళకు, 30 సంవత్సరాలు కావస్తున్న 50 సంవత్సరాలు దాటిన వాళ్ళు అనేక మంది ఉన్నారు. వాళ్ళలో కంటి చూపు, మోకాళ్ళనొప్పులు, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వాళ్ళు అనేక మంది ఉన్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి మినహాయింపు ఇవ్వడం కనీస న్యాయం. ప్రధానోపాధ్యాయ పదోన్నతిలో 50 సంవత్సరాలు దాటిన వారికి డిపార్ట్‌మెంట్ పరీక్ష నుండి మినహాయింపు ఉంది. 2024 సంవత్సరంలో ఎన్‌సిటిఇ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివరణ కోరితే 2010 కంటే ముందు టీచర్స్‌కు టెట్ అవసరం లేదని వివరణ ఇచ్చారు. ప్రస్తుతం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు 30 నుండి 40 వేల మంది టీచర్స్‌పై ప్రభావం పడుతుంది. భాషోపాధ్యాయులు ఉర్దూ, కన్నడ ఇతర దేశ భాషలలో బోధించే ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్‌లో పేపర్ 3 నిర్వహిస్తున్నారు. తెలంగాణలో భాషోపాధ్యాయులకు సాంఘిక శాస్త్రం 60 మార్కులకు కేటాయించడం వలన అనేక మంది తెలుగులో ఉత్తీర్ణత సాధించడం లేదు. ముఖ్యంగా తెలుగు భాషలో నిర్వహించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు కోరుకుంటున్నారు. బయాలజీ ఉపాధ్యాయులకు గణితం, భౌతిక శాస్త్రంలో పరీక్షలు నిర్వహించడం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను, వారి మానసిక వేదనను అర్థం చేసుకొని పేపర్ 3 నిర్వహించి భాషోపాధ్యాయులకు న్యాయం చేయాలి. ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు 60 మార్కులు, బిసిలకు 75 మార్కులు, ఒసిలకు 90 మార్కులు రావాలనడం సమంజసంగా లేదు. ఏ పరీక్షలలోనైనా 35 మార్కులకే ఉత్తీర్ణత ఉంటుంది. అలాంటిది టెట్‌లో 90 మార్కులు రావాలన్న నియమం ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తుంది. కులప్రాతిపదికన మార్కులు కేటాయించడం ఏ పరీక్షలలోనూ లేదు. ఒక పాఠశాలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి నలుగురు ఉపాధ్యాయులు ఉంటే నలుగురిలో ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులకు 65% మార్కులు, బిసి ఉపాధ్యాయుడికి 77 మార్కులు, జనరల్ (ఒసి) ఉపాధ్యాయుడికి 89 మార్కులు అందరి కంటే ఎక్కువ వచ్చినప్పటికీ ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఉపాధ్యాయులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రకటించి జనరల్ ఉపాధ్యాయుడు ఉత్తీర్ణత కాలేదు అనడం విశేషం. సమాజం దృష్టిలో, విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టిలో, వారి భార్యాబంధువుల దృష్టిలో టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించని ఉపాధ్యాయుడిగా చిన్నచూపు. టెట్ పరీక్ష అంటే ఉపాధ్యాయ అర్హత పరీక్ష 25, 30 సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థులకు బోధించి, ఉత్తమ పౌరులను తయారు చేసి కొంత మంది విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించేటట్లు సలహాలు, సహకారం అందించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం చేత, స్వచ్ఛంద సంస్థల చేత ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానింపబడి టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించనంత మాత్రాన ఉపాధ్యాయ వృత్తికి పనికి రాడనడం ఏ రకమైన నీతి, న్యాయం, ధర్మమో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్‌సిఆర్‌టిఇ) ఆధ్వర్యంలో పుస్తక రచయితలుగా ఉన్నవారు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించలేదు కాబట్టి ఉపాధ్యాయుడిగా అర్హత లేదు అనడం సమంజసమేనా? భాషోపాధ్యాయులు (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడం, తమిళం ఇతర దేశీయ భాషలు)బయోలజీ బోధించే ఉపాధ్యాయులకు వారు బోధించే సబ్జెక్టులో టెట్ పరీక్షను నిర్వహించకుండా వారికి సంబంధం లేని ఆంగ్లం, సాంఘికశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రం, మానసిక శాస్త్రంలో పరీక్షలను నిర్వహించి ఉత్తీర్ణత సాధించాలని అనడం విచారించదగిన విషయంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయ అర్హత పరీక్ష మాదిరిగా డాక్టర్ అర్హత పరీక్ష, న్యాయవాద అర్హత పరీక్ష, ఇంజినీర్ అర్హత పరీక్ష అంటూ ఏ వృత్తిలో లేని అర్హత పరీక్ష ఉపాధ్యాయులకు మాత్రమే నిర్వహించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెట్ ఉత్తీర్ణత సాధించకుంటే పదోన్నతి రాదనడం, ఉద్యోగం వదులుకోవలనడం ఇదేమి న్యాయమని అనేకమంది ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. విద్య ఉమ్మడి జాబితాలో ఉండడంవల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన విధానం అమలు చేస్తుందో అని ప్రశ్నార్థకంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీచర్స్‌గా 2010 కంటే ముందు ఉన్న వాళ్ళకు టెట్‌నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుకుంటున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్‌టిఎఫ్) ఆధ్వర్యంలో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పదవీవిరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు నగదు రహిత హెల్త్ కార్డుల కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడం గొప్ప పరిణామంగా వారు భావిస్తున్నారు.

# ఏపీలో నియోజకవర్గాలకు ర్యాంకులు.. ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు..

ఏపీలో ప్రభుత్వ పాలనను పరుగులు పెట్టించేందుకు సీఎం చంద్రబాబు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పనితీరుపై సర్వే నిర్వహించి, వాటికి ర్యాంకులు, గ్రేడులు కేటాయించారు. ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంతృప్తి వంటి అంశాల ఆధారంగా చేపట్టిన ఈ సర్వేలో 93 శాతం మార్కులతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గానికి బీజేపీ నేత సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ ర్యాంకుల్లో 92 శాతం మార్కులతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గాజువాక నియోజకవర్గం రెండో స్థానాన్ని దక్కించుకుంది. కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం, విజయవాడ తూర్పు నియోజకవర్గాలు వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ప్రభుత్వ పథకాల అమలు, శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం, ఫైళ్ల పరిష్కారం వంటి పలు కీలక అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే నిర్వహించారు. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాలను ‘ఎ+, ‘ఎ, ‘బి’ గ్రేడులుగా విభజించారు. వీటిలో 21 నియోజకవర్గాలు ‘ఎ+’ గ్రేడులో, 153 నియోజకవర్గాలు ‘ఎ’ గ్రేడులో ఉండగా, కేవలం ఒక్క నియోజకవర్గం మాత్రమే ‘బి’ గ్రేడులో నిలవడం గమనార్హం. పాలనలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న చంద్రబాబు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, వారి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు సలహాలు ఇస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన పల్లా శ్రీనివాసరావు, తాజాగా ఆయన నియోజకవర్గం పనితీరులోనూ రెండో స్థానంలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పనితీరును మరింత మెరుగుపరచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.

# అమెరికాతో ఉద్రిక్తతలు..

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్‌లో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ 37 ఏళ్లుగా పాటిస్తున్న ఒక కీలక సంప్రదాయాన్ని తొలిసారిగా పక్కనపెట్టారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 8న జరిగే వైమానిక దళ కమాండర్ల సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. 1989లో నాయకత్వ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ప్రతి సంవత్సరం ఈ సమావేశానికి హాజరవుతూ వస్తున్నారు. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో కూడా ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. 1979 ఫిబ్రవరి 8న ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు పహ్లవి రాజవంశాన్ని కూలదోసి, ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అయతొల్లా రుహొల్లా ఖమేనీకి మద్దతు ప్రకటించారు. ఆ చారిత్రక ఘటనకు గుర్తుగా ఏటా ఈ తేదీన వైమానిక దళ ఉన్నతాధికారులు సుప్రీం లీడర్‌తో భేటీ అవుతారు. ఈ ఏడాది ఖామేనీకి బదులుగా ఆర్మీ చీఫ్ అబ్దొల్‌రహీం మౌసవి కమాండర్లతో సమావేశమయ్యారు.

**అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతలు**

ఖమేనీ గైర్హాజరు వెనుక అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతలే కారణమని అంతర్జాతీయంగా విశ్లేషణలు వెలువడుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తన సైనిక ఉనికిని భారీగా విస్తరిస్తోంది. తమపై అమెరికా దాడి చేస్తే, ఈసారి యుద్ధం మధ్యప్రాచ్యం మొత్తం విస్తరిస్తుందని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. గతేడాది జూన్‌లో ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య 12 రోజుల పాటు జరిగిన యుద్ధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు.

ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తన యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌకను అరేబియా సముద్రానికి పంపింది. డజను ఎఫ్–15 ఫైటర్ జెట్లు, ఎంక్యూ–9 రీపర్ డ్రోన్లు, ఇతర యుద్ధ విమానాలు జోర్డాన్‌లోని వైమానిక స్థావరానికి చేరుకున్నాయని బీబీసీ తన కథనంలో పేర్కొంది. యూఎస్ఎస్ డెల్బర్ట్ డి బ్లాక్ యుద్ధనౌక సూయజ్ కాలువ ద్వారా ఎర్ర సముద్రంలోకి ప్రవేశించినట్టు శాటిలైట్ చిత్రాలను విశ్లేషించి వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలో నిఘా కోసం పలు డ్రోన్లు, నిఘా విమానాలు కూడా తిరుగుతున్నట్టు సమాచారం. ఇరాన్ క్షిపణి వ్యవస్థపై చర్చ జరగాలని అమెరికా పట్టుబట్టడం, తాము కేవలం అణు కార్యక్రమంపైనే చర్చిస్తామని ఇరాన్ స్పష్టం చేయడంతో ఇరు దేశాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది.

# తొలి ఎన్నికల బరిలో విజయ్.. రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!

నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇది పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం ఇచ్చేందుకు రూపొందించిన వ్యూహమని టీవీకే నేతలు చెబుతున్నారు. చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం పట్టణ ఓటర్లు, మొదటిసారి ఓటు వేయనున్న యువతలో విజయ్‌కు మంచి ప్రచారం కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేయడం ద్వారా పార్టీ కేవలం చెన్నైకే పరిమితం కాదనే సంకేతాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి వెలచ్చేరి, విక్రవాండి, నాగపట్టణం వంటి నియోజకవర్గాలను కూడా పరిశీలించినా, ఓటర్లతో ఉన్న పరిచయం, క్షేత్రస్థాయిలో పార్టీ సన్నద్ధత ఆధారంగా విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలను ఖరారు చేసినట్లు సమాచారం. విజయ్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండటం, అధికార డీఎంకే బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలను పెంచుకునేందుకే రెండు చోట్ల పోటీ చేయాలనే జాగ్రత్తతో కూడిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలకు డీఎంకే ఎమ్మెల్యేలు ఏ.ఎం.వి. ప్రభాకర రాజా, ఇనిగో ఎస్. ఇరుదయరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ రెండు చోట్లా పోటీ ఆసక్తికరంగా మారనుంది. త్వరలోనే విజయ్ తన ప్రచార వ్యూహాలను ప్రకటించి, బహిరంగ సభలను ముమ్మరం చేయనున్నారు.

# ‘పరీక్షా పే చర్చ‘లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ‘వికసిత భారత్‘ నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ ‘పరీక్షా పే చర్చ 2026‘ రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆసక్తిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. “ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి“ అని మోదీ విద్యార్థులకు వివరించారు.

అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

# అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు..అయినా జైలుకే!

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, ఆయన జైలు నుంచి ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులో గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు ఇవాళ ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని అంతా భావించారు. అయితే, ఆయన బెయిల్‌పై విడుదలవుతున్న సమయంలోనే పట్టాభిపురం పోలీసులు మరో కేసులో రంగప్రవేశం చేశారు. గతంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో పీటీ వారెంట్‌పై అంబటిని స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం, ఆయనకు 14 రోజుల పాటు అంటే ఈ నెల 22 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సీఎంపై వ్యాఖ్యల కేసులో ఈ నెల 1న అరెస్టయిన అంబటి, అప్పటి నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరో కేసులో రిమాండ్ పడటంతో పోలీసులు ఆయన్ను తిరిగి రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. కాగా, అంబటి రాంబాబుపై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36 కేసులు నమోదైనట్లు సమాచారం.

# ఎంఐఎం మద్దతు లేకుండా కాంగ్రెస్ గెలిచిందా?

- మొదటి పేజి తరువాయి

అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం సత్తా ఏమిటో చూపుతామని అన్నారు. మరోవైపు అసోం సీఎం హిమంత బిశ్వపై హైదరాబాద్ పోలీసులకు ఒవైసీ ఫిర్యాదు చేశారు. ముస్లింలను కాల్చుతున్నట్టుగా ఉన్న వీడియోను పోస్టు చేసినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఒవైసీ అన్నారు. ముస్లింలను రెచ్చగొట్టేందుకు దురుద్దేశపూర్వకంగా ఈ వీడియోను హిమంత పోస్టు చేశారని మండిపడ్డారు. జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించేలా ఆయన తీరు ఉందని విమర్శించారు.

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి
# విపక్షాల ప్లాన్..

- మొదటి పేజి తరువాయి

తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్ధాంతరంగా వాయిదా వేశారు. ‘ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది‘ అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. అంతకుముందు కొందరు మహిళా ఎంపీలు ప్లకార్డులతో ప్రధాని సీటు వద్దకు (ఆ సమయంలో ప్రధాని అక్కడ లేరు) వెళ్లారు. స్పీకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ “పూర్తి అబద్ధాలు“ అని కొట్టిపారేశారు. “ప్రధాని ఇప్పుడు స్పీకర్ చాటున దాక్కుంటున్నారు... ఆయనకు ధైర్యం లేదు“ అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు హైలైట్ చేయనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి. 2020లో భారత్–చైనా సరిహద్దు వివాదంపై ఉన్న ఆ పుస్తక భాగాలను రికార్డుల్లో చేర్చాలని రాహుల్ పట్టుబట్టారు. తాను ఆ సమాచారానికి బాధ్యత వహిస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చినా స్పీకర్ అంగీకరించలేదు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో నిరసన తెలిపిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. “రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీనిపై నిరసన తెలిపితే మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఇది అంత పెద్ద నేరమా?“ అని సస్పెండైన ఎంపీ అమరీందర్ రాజా వారింగ్ ప్రశ్నించారు. ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

## పంజాబ్ సీఎం విదేశీ పర్యటనకు
# అనుమతినివ్వని కేంద్రం

- మొదటి పేజి తరువాయి

పర్యటన అర్ధాంతరంగా రద్దయింది. ఇటీవల మాన్ విదేశీ పర్యటనలకు అనుమతి నిరాకరించడం ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం. పంజాబ్ ప్రభుత్వం వచ్చే నెలలో నిర్వహించ తలపెట్టిన ‘ఇన్వెస్టర్స్ సమ్మిట్‘ కోసం పెట్టుబడులను ఆహ్వానించడానికి భగవంత్ మాన్ చెక్ రిపబ్లిక్ మరియు నెదర్లాండ్స్‌లో పర్యటించాల్సి ఉంది. పారిశ్రామికాభివృద్ధి, విద్య, మరియు విదేశీ పంజాబీల సహకారం కోసమే ఈ పర్యటన ఖరారైంది. అయితే కేంద్రం నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడింది.

**వివాదాస్పదంగా ‘పొలిటికల్ క్లియరెన్స్’**

రాష్ట్రాల ముఖ్యమంత్రులు విదేశాల్లో పర్యటించేందుకు విదేశాంగ శాఖ అనుమతి తీసుకోవడం తప్పనిసరి. దీనినే పొలిటికల్ క్లియరెన్స్ గా వ్యవహరిస్తారు. అయితే, ఈ నిబంధన చుట్టూ వివాదాలు ముసురుకుంటున్నాయి. పంజాబ్ విషయానికి వస్తే.. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పర్యటనలపై కేంద్రం వరుసగా ఆంక్షలు విధిస్తోంది. పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరిస్తోంది. ఈ ఏడాది జనవరిలో యూకే మరియు ఇజ్రాయెల్ లో పర్యటించేందుకు మాన్ అనుమతి కోరగా నిరాకరించింది. గతంలో పారిస్ ఒలింపిక్స్ సందర్శనకూ ఇలాగే అడ్డుచెప్పడంతో ఆ పర్యటన రద్దయింది. తాజాగా చెక్ రిపబ్లిక్, నెదర్లాండ్స్ పర్యటనకూ మాన్ కు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. అయితే, ఈ అనుమతిని నిరాకరించడానికి గల కారణాలను విదేశాంగ శాఖ బహిరంగంగా వెల్లడించలేదు. ఈ వ్యవహారం ఇప్పుడు కేంద్ర–రాష్ట్ర సంబంధాల మధ్య మరోసారి చిచ్చు రేపింది.

**కేంద్రంపై ‘ఆప్’ విమర్శ**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల అభివృద్ధిని కేంద్రం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు విదేశాలకు వెళ్తున్నప్పుడు పంజాబ్ సీఎంకు మాత్రమే అనుమతి ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు.

# రైతుల ఇబ్బందులు తొలిగేలా చర్యలు

-ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు

-లింగసముద్రంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి

-అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచన





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9**

రైతుల రెవిన్యూ కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను లింగసముద్రంలో ఆయన రైతులకు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే కార్యక్రమంలో ఇష్టం వచ్చినట్లు రికార్డులు తయారుచేసి, రైతులందరికీ కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని విమర్శించారు. అధికారులపై ఒత్తిడితెచ్చి రీ సర్వేను హడావుడిగా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే చెప్పారు. మొదటగా పాసుపుస్తకాలపై జగన్ ఫోటోను తొలగించి, రాజముద్రతో కూడిన పుస్తకాలను ప్రస్తుతం అందిస్తున్నామని చెప్పారు. అలాగే విస్తీర్ణంలో తేడాలు, ఆన్లైన్ సమస్యలు, రికార్డులను సరి చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని, అంతకు మించిన సమస్యలను మాత్రమే సబ్ కలెక్టర్ కోర్టుకు వెళ్లేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. రెవిన్యూ అధికారులు ప్రస్తుత రీ సర్వే విషయంలో మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకతీతంగా రైతులందరికీ న్యాయం చేయాలని, సున్నితమైన సమస్యలను తన దృష్టికి వెంటనే తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్మార్వో హనుమాయమ్మ, ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు, మండల ఎడ్యుకేషన్ అధికారి మాల్యాద్రి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు ఆడపా రంగయ్య వంకాయలపాటి మాల్యాద్రి, బింకం శేషయ్య, జంపాల శివ, పొంకం బ్రహ్మయ్య , అంగులూరి చిన్న కొండయ్య కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలనే దే

# ప్రజాదర్బార్ లక్ష్యం

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 9**


గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ , పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ,ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.

# శిథిలావస్థకు చేరిన మొహిద్దీన్ పురం బ్రిడ్జి

## తుప్పు పట్టిన ఇనుప రాడ్లతో పొంచి ఉన్న ప్రమాదం

## ఎప్పుడు కూలిపోతుందోనని ఆందోళనలో ప్రజలు









**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

మొహిద్దీన్ పురం ప్రాంతంలో ఉన్న కీలకమైన బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఉందని అర్ధవీడు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి మధ్యలో నాటిన నిర్మాణం పిల్లర్ బలహీనపడటంతో పాటు, ఇనుప రాడ్లు తుప్పు పట్టి బయటకు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బ్రిడ్జి పైభాగంలో పగుళ్లు ఏర్పడి, కాంక్రీట్ ముక్కలు ఊడిపడుతున్నాయి. కొన్ని చోట్ల రాడ్లు పూర్తిగా బయటకు వచ్చి వేలాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ బ్రిడ్జి మీదుగా రోజూ వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. ప్రత్యేకించి వర్షాకాలంలో బ్రిడ్జి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. బ్రిడ్జి కూలిపోతే ప్రాణనష్టం తప్పదని, భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. "ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తరువాతే అధికారులు స్పందిస్తారా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్రిడ్జి ద్వారా పాపినేని పల్లె లోయ నుండి అనేక గ్రామాల ప్రజలు, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు నిత్యం కంభంకు ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ అధికంగా ఉండటంతో ప్రమాదం మరింత పెరుగుతోంది. బ్రిడ్జి పై సరైన రక్షణ గోడలు లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమవుతోందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే ఒకవైపు రక్షణ గోడ కూలిపోయి తుప్పు పట్టిన ఇనుపరాడ్లు బయటపడ్డాయి. ఇంజినీరింగ్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, బ్రిడ్జి తక్షణమే మరమ్మతులు చేయకపోతే పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా బ్రిడ్జిని వెంటనే పరిశీలించి, కొత్త బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. మొహిద్దీన్ పురం బ్రిడ్జి పరిస్థితి ఇలా కొనసాగితే, అది పెద్ద విషాదానికి దారితీయవచ్చన్న భయం ఇప్పుడు అందరిలోనూ నెలకొంది.

## భైరవకోనలో మహాశివరాత్రి ఏర్పాట్లపై కోఆర్డినేషన్ సమావేశం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

కనిగిరి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం భైరవకోనలో మహాశివరాత్రి మహోత్సవాల నిర్వహణపై మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసినట్లు దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను భక్తుల సమక్షంలో శాంతియుతంగా, వైభవోపేతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు సమావేశానికి తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో

# నకిలీ బర్త్ సర్టిఫికెట్..!

### డాక్టర్ సంతకం ఫోర్జరీ..?

### తేదీల మార్పు..? పైసా వసూలు..?

### రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్న చిన్నారి తల్లిదండ్రులు



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ప్రభుత్వ ఆస్పత్రి అంటే ప్రజలకు రక్షణగా ఉండాలి. కానీ పుల్లలచెరువులోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రం ఓ పేద గిరిజన కుటుంబానికి నరక యాతనగా మారింది. ఇక్కడి నిర్లక్ష్యం, అక్రమాలు, నకిలీ పత్రాల ఆరోపణలు వింటే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే.పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామపంచాయతీ అక్కపాలెం చెంచుగూడెంకు చెందిన సావిడి అను అనే మహిళ 10-03-2024న పుల్లలచెరువు ప్రభుత్వ ఆస్పత్రిలో రెండో కాన్పు చేశారు. ప్రసవం ప్రభుత్వ ఆస్పత్రిలోనే జరిగితే, 21 రోజుల్లోపు బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలి అన్నది చట్టం. కానీ ఇక్కడ చట్టం పుస్తకాలకే పరిమితమైంది.21 రోజులు కాదు 21 నెలలు అయినా లాభం లేదు..! బిడ్డ పుట్టిన తర్వాత రోజుల తరబడి, నెలల తరబడి అడిగినా బర్త్ సర్టిఫికేట్ ఇవ్వలేదు.చివరకు 2025 ఆగస్టు 7న జారీ చేసినట్లు చూపించి, దానిని కూడా బాధితుల చేతికి ఇవ్వకుండా మరో ఆరు నెలలు గడిపేశారు.2024లో పుట్టిన పాపకు 2026లో సర్టిఫికేట్ ఇవ్వడమేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.బర్త్ సర్టిఫికేట్ చేతబట్టి చిన్నారికి ఆధార్ కార్డు చేయించేందుకు గ్రామ సచివాలయానికి వెళ్లిన బాధితులకు అక్కడ అసలు నిజం తెలిసింది.ఇది బర్త్ సర్టిఫికేట్ కాదు ఇది నకిలీ పత్రం అంటూ ఆధార్ నమోదు కేంద్రంలో పూర్తిగా తిరస్కరించారు.విషయం చెప్పేందుకు తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లగా, సమస్యను పరిష్కరించాల్సిన వారు మరింత పెద్ద అక్రమానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు.ముందుగా ఇచ్చిన బర్త్ సర్టిఫికేట్ పై కొత్త ముద్ర,కొత్త తేదీ వేసి చేతులు దులుపుకున్నారని వాపోతున్నారు.ఈ వ్యవహారంపై ఆస్పత్రిలోని డాక్టర్ శ్రీనాథ్‌ను ప్రశ్నించగా, ఆ సర్టిఫికేట్‌పై ఉన్న సంతకం నాది కాదు. ఎవరో నా సంతకాన్ని ఫోర్జరీ చేశారు. అని చెప్పారని బాధితులు వెల్లడించారు.ఇది కేవలం తప్పిదమా లేదా ప్రభుత్వ రికార్డులతో ఆటలాడుతున్న ముఠా పనా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బర్త్ సర్టిఫికేట్ ఇవ్వడానికి ముందు ఆస్పత్రి సిబ్బంది తమ వద్ద నుంచి డబ్బులు తీసుకున్నారని బాధితులు బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు సమస్య వస్తే,పంచాయతీ సెక్రటరీ దగ్గరికి వెళ్లి కొత్తగా తీసుకోండి అంటూ తప్పించుకుంటున్నారని తలిదండ్రులు వాపోతున్నారు.ఇక్కడే డెలివరీ జరిగింది మీరు ఎందుకు సరైన బర్త్ సర్టిఫికేట్ ఇవ్వరు? అని అడిగితే, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా దురుసుగా మాట్లాడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నకిలీ సంతకాలపై సమగ్ర విచారణ జరిపి,డబ్బులు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, బాధిత చిన్నారికి తక్షణమే చెల్లుబాటు అయ్యే బర్త్ సర్టిఫికేట్ ఇప్పించాలని వారు కోరుకున్నారు.ఎలాగైనా బర్త్ సర్టిఫికేట్ ఇప్పించండి అని ఆ గిరిజన కుటుంబం కన్నీళ్లతో వేడుకుంటోంది.

# ప్రకాశం బాలోత్సవంలో స్మార్ట్ జెన్ స్కూల్ విద్యార్థిని ఘన విజయం





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9:**

ప్రకాశం జిల్లాలో నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమంలో స్మార్ట్ జెన్ పాఠశాల విద్యార్థిని అమూల్య (8వ తరగతి) నృత్య ప్రదర్శన విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ, బాలోత్సవం వంటి జిల్లా స్థాయి పోటీల్లో మా విద్యార్థిని పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలు మరింత పెంపొందుతాయని,చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది అని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థినికీ అభినందనలు తెలియజేశారు.

# సెయింట్ మార్స్ విద్యార్థులకు అభినందించిన

**నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కే. తిరుపాల్ రెడ్డి.**




**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

ప్రభుత్వ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మండల స్థాయి వక్తృత్వ పోటీలలు జరిగాయి. ఈ పోటీలలో సెయింట్ మార్క్స్ విద్యార్థుల మొదటి, రెండవ మరియు మూడవ స్థానాలు విజేతలుగా నిలిచారు. నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కే. తిరుపాల్ రెడ్డి విజేతలకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ మార్క్స్ మేనేజ్మెంట్ ఒక్క విద్యావిషయక సూచికనే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను సిద్ధపరచుచున్నదని,అందుకు తార్కాణమే విద్యార్థుల విజమని ఆయన తెలిపారు. ఒకే పాఠశాల విద్యార్థులకు మొదటి, రెండు, మూడు బహుమతులు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానం కలిగి, సాంకేతిక రంగాలలో కూడా ముందంజలో ఉండాలని ఆయన కోరారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను కే. తిరుపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యం.జయకుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

పొదిలి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న కే రాముడు తన నిజాయితీని చాటుకున్నారు. సోమవారం నాడు పొదిలి నుండి గుంటూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సులో బంగారపు తాళిబొట్టు దొరికింది. తాళిబొట్టును తీసుకున్న కండక్టర్ రాముడు దానిని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావుకు అప్పగించారు. డిపో మేనేజర్ శంకరరావు విచారించి, తాళిబొట్టు పోగొట్టుకున్న మార్కాపురం జిల్లా పుల్లలచెరువు గ్రామానికి చెందిన దామసాని తిరుపతమ్మకు తాళిబొట్టును అప్పగించారు. బాధితురాలు తిరుపతమ్మ తాను పోగొట్టుకున్న తాళిబొట్టును అందజేసినందుకు డిపో మేనేజర్ శంకరరావు, కండక్టర్ రాముడు లకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఐ సుబ్బయ్య, ఏ డి సి లు ముల్లా షరీఫ్, శేషయ్య, ఆచారి, వి ఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో... కందుకూరు ప్రీమియర్ లీగ్ (5) పోటీలను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో మొత్తం 24 టీములు పోటీ పడుతుండగా, ఆయా జట్ల క్రీడాకారులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిచయం చేసుకున్నారు. క్రీడల ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని ఆటలకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి స్పోర్ట్స్ కోటా శాతాన్ని పెంచిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువకులు క్రీడల్లో సత్తా చాటి కందుకూరుకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా కందుకూరులో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. తగిన స్థలాన్ని ఎంపిక చేసి, తన సొంత నిధులతో ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. 2014 -19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, ఇదే ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అడుగు పడిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 75 శాతం నిర్మాణం టిడిపి హయాంలోనే పూర్తయిందని,



కాగా గత వైసిపి ప్రభుత్వంలో కనీసం రేకులను కూడా ఏర్పాటు చేయలేకపోయారని ఎమ్మెల్యే విమర్శించారు. ఇటీవల కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాజిద్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ... ఎమ్మెల్యే నాగేశ్వరరావు సంతాపం ప్రకటించారు. సాజిద్ మంచి వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ సలాం, షేక్ సలాం, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్బాషా, షేక్ ఖాదర్ వలీ, కేపీఎల్ టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు షేక్ జలీల్, షేక్ రియాజ్, కె చిరంజీవి, షేక్ మస్తాన్ వలి,షేక్ నాయబ్ రసూల్ నాగరాజు పాల్గొన్నారు.



# ప్రకాశం ఈఈఈ విద్యార్థుల 132

## కేవీ సబ్‌స్టేషన్‌కు సందర్శన



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం ఈఈఈ విద్యార్థుల కోసం కందుకూరు -కోవూరు రోడ్డులో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌కు ఫీల్డ్ విజిట్‌ను నిర్వహించారు. ఈ ఫీల్డ్ విజిట్ సందర్భంగా ఏపీ ట్రాన్స్కోకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యం. శోభ రాణి విద్యార్థులకు సబ్‌స్టేషన్‌లో ఉపయోగించే వివిధ విద్యుత్ పరికరాలు, విద్యుత్ ప్రసరణ విధానం, రక్షణ వ్యవస్థలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెరుపు నిరోధకాలు, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు, వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఐసోలేటర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, వివిధ రకాల కండక్టర్ల పనితీరును ప్రాక్టికల్‌గా చూపిస్తూ వివరించారు. అంతేకాకుండా గేట్ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలకు సక్రమంగా సిద్ధమైతే ఎలక్ట్రికల్ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశాలు ఉన్నాయని ఆమె విద్యార్థులను ప్రోత్సహిస్తూ మార్గదర్శక సూచనలు అందించారు. ఆమె వివరణా విధానం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ఈ సందర్శనకు అవకాశం కల్పించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి. శ్రీనివాస్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అవగాహనను పొందేందుకు ఇలాంటి ఫీల్డ్ విజిట్లు ఎంతో అవసరమని తెలిపారు. ఈఈఈ విభాగం ఇలాంటి విద్యా పర్యటనలను మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, ఈ తరహా ఫీల్డ్ విజిట్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు ఈ కార్యక్రమం విద్యార్థుల అకడమిక్ కెరీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని అభినందించారు. ఈ సందర్శనలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ మీరా షరీఫ్, అకడమిక్ ఇన్చార్జి మీరవలి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు యం. నిఖిల్, పి. ఏడుకొండలు, పి.యం. రూప, ఐ. శ్రీదేవి, డాక్టర్ షేక్ ఆరిఫ్ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును యథావిధిగా కొనసాగించాలి

## ఎస్ కె వై పెద్ద మస్తాన్ డిమాండ్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిపిఐ పార్టీ ధర్నా నిర్వహించి ఈసీ సాయిరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎస్.కే.వై. పెద్ద మస్తాన్ మాట్లాడుతూ, దేశంలో పేదలకు పనుల్లేక గ్రామాలు విడిచి పట్టణాలకు వలసలు వెళ్లే పరిస్థితుల్లో 2004లో అప్పటి యూపీఏ ప్రభుత్వం వామపక్ష పార్టీల డిమాండ్ మేరకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిందన్నారు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి 'వికసిత్ భారత్ జీ రామ్'గా సవరణ బిల్లును ఆమోదించడం దారుణమని ఆయన విమర్శించారు. పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీయడానికి గ్రామీణ వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ పార్టీ మండల జాయింట్ కార్యదర్శులు గువ్వల నరసింహులు, షేక్ మౌలాలి, సిపిఐ పార్టీ నాయకులు వై మౌలాలి, యన్ నారాయణ, యం గోవిందు, యం ప్రసాదు, ఎస్ మహేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర సమక్షంలో 34 కుటుంబాల టిడిపి చేరిక

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**



మండలంలోని డి.జి.పేట గ్రామానికి చెందిన 34 కుటుంబాలు సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా పార్టీలో చేరిన వారికి టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టిడిపి పని చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే టిడిపిలో చేరిన పలువురు మాట్లాడుతూ, స్థానిక అభివృద్ధి, పారదర్శక పాలన కోసం టిడిపి విధానాలు ఆకర్షించాయని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చూపుతున్న చొరవకు మద్దతుగా టిడిపిలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్ సి మాలకొండయ్య, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, పాలిశెట్టి సత్యం, పావని తిరుపతయ్య, సంగిశెట్టి పీరయ్య, పోకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాంజలి ద్వారా విద్యాసంస్థలలో మౌలిక వసతులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ప్రజల సహకారం తోనే ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక వసతులు సమకూర్చుకోగలుగుతామని మండల విద్యాశాఖాధికారులు కె. ప్రసాదరావు, ఆర్ కొండారెడ్డి లు అన్నారు . విద్యాంజలి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన అకడమిక్ ఇన్స్ట్రక్టర్లు వాలంటీర్లు వంటి సిబ్బంది నియామకం తరగతి గదులు తాగునీరు కంప్యూటర్లు వంటి మౌలిక సదుపాయల కల్పన జరుగుతోందన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుని వారి పాఠశాలల అవసవాలను పేర్కొనలన్నారు. దాతలు కార్పొరేట్ కంపెనీలు సిఎస్ఆర్ నిధులు వినియోగించి పాఠశాలల అవసరాలు తీర్చడం జరుగుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యాంజలి పోర్టల్ ద్వారా ఇప్పటికే అనేక పాఠశాలలో దాతల ద్వారా అభివృద్ధి అయ్యాయని తెలిపారు విద్యాంజలి శిక్షణ కార్యమంలో విద్యాశాఖ అధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, రిసోర్స్ పర్సన్లు ఓ వెంకటేశ్వర్లు, రామకృష్ణ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

# కుందుర్రులో సంతాప సభకు హాజరైన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

సంతమాగులూరు మండలంలోని కుందుర్రు గ్రామంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ వూట్ల. నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావు సంతాప సభ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హాజరయ్యారు. ముందుగా సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి అశోక్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుబ్బారావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ?ఈ పరామర్శలో అశోక్ కుమార్ వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ కన్వీనర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ భూసార పరీక్షల శిక్షణ కార్యక్రమాల నిర్వహణ





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9**

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుంతకల్లు వారి సహకారంతో, పీఎం ఉష కార్యక్రమం ఆర్థిక సహకారంతో డ్రోన్ పైలెట్ టెక్నాలజీ భూసార పరీక్షల నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే సర్టిఫికెట్ కోర్సులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్, ఇటువంటి కార్యక్రమాన్ని తమ కళాశాలలో ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించినందుకు కళాశాల విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత గుప్తాకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుంతకల్లు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఐదు రోజులు జరుగుతుందని, తమ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు శాస్త్రవేత్తలు డాక్టర్ జ్యోతి డాక్టర్ వివేక కామత్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ నేటి వ్యవసాయంలో ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. పెరుగుతున్న జనాభా యొక్క అవసరాలకు తగ్గట్టుగా దిగుబడి వచ్చే విధంగా పంటలను పండించుకోవాలని వారు విన్నవించారు. ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు పిచికారికి కూడా డ్రోన్లను ఉపయోగించుకోవచ్చని వారు తెలియజేశారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులు ప్రతాప్, ప్రవీణ్, నరేష్ రోహిణి తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐదు రోజులు పాటు ఈ సర్టిఫికెట్ కోర్స్ జరుగుతుందని వారు తెలిపారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ మరియు ఫిజిక్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం వృక్ష శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో భూసార పరీక్షల శిక్షణా కార్యక్రమం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. శ్రీహరి, డాక్టర్ జె. హనుమంతరావు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, శ్రీ బి. కమల బాబు, డాక్టర్ కె వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ఏనుగుల పుల్లయ్య




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 9**

బడుగు బలహీన వర్గాల అండగా ఉన్న వ్యక్తి ఏనుగుల పుల్లయ్య అని సిపిఎం నాయకులు సోమయ్య అన్నారు. పట్టణంలోని ఏనుగుల పుల్లయ్య స్తూపం వద్ద 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు , సోమయ్య,రఫీ, ఏపీడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం అధ్యక్షుడు ఎన్వి రమణ, మాట్లాడుతూ ఏనుగుల పుల్లయ్య బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఆయన మనవళ్లు ఏనుగుల,సురేష్, తో పాటు సిపిఎం. నాయకుడు గాలి వెంకటరామిరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అద్దంకి నియోజకవర్గంలో పర్యటించనున్న మంత్రి గొట్టిపాటి. రవికుమార్

### గుండ్లకమ్మలో చేప పిల్లలను విడుదల చేయనున్న మంత్రి

**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 9:**



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ (బుజ్జి) మంగళవారం అద్దంకి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. మంత్రి పర్యటన ఉదయం 9:30 గంటలకు అద్దంకి మండలం, మణికేశ్వరం గ్రామం నుండి ప్రారంభమవుతుంది. అక్కడ గుండ్లకమ్మ నదిలో చేప పిల్లలను విడుదల చేసే 'మీనోత్సవం' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అనంతరం 11:00 గంటలకు జె.పంగులూరు మండలం, కొండమంజులూరు గ్రామానికి చేరుకుని, అక్కడ నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తారు. ?చివరగా, మధ్యాహ్నం 12:30 గంటలకు బల్లికురవ మండలం, కొణిదెన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. ప్రభుత్వ పథకంలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. మంత్రి పర్యటన దృష్ట్యా ఆయా మండలాల అధికారులు, పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన రైతు ప్రతినిధులు

**-సిగరెట్లపై 40 శాతం జీఎస్టీ సరికాదు**

**-పొగాకు రేట్లపై ప్రభావం చూపే అవకాశం**

**-కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9**

పొగాకు రైతు ప్రతినిధులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని కలిశారు. తమ సమస్యలపై ఆయనకు మెమోరాండం అందజేశారు. సిగరెట్లపై 40 శాతం జీఎస్టీని విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కేంద్ర ప్రభుత్వం దానిపై పునరాలోచన చేయాలన్నారు. ఈ నిర్ణయంతో పొగాకు రేట్లు తగ్గే అవకాశం ఉందని, అదే జరిగితే పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. వెంటనే ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రైతులు నష్టపోకుండా చూడాలని ఎమ్మెల్యేకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎస్ సెక్రటరీ తాటికొండ రమణయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, దామా మల్లేశ్వరరావు, కొప్పోలు రమణమ్మ పాల్గొన్నారు.



# నూరు శాతం ఫలితాలు సాధించాలి - డీఈఓ బాలాజీరావు





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 9:**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీరావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతిరోజు స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేయాలని సూచించారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మోడల్ పేపర్లను విద్యార్థుల చేత క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున సమయాన్ని వృథా చేయకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బాలోత్సవ్ పోటీలలో జిల్లా స్థాయిలో బహుమతులు సాధించిన బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు డిఈఓ బహుమతులు అందజేశారు. అనంతరం పలుకూరు హైస్కూల్ ను డీఈఓ సందర్శించి 10వ తరగతి ప్రీపబ్లిక్ పరీక్షలను, అలాగే ఏఫ్.ఏ-4 పరీక్షలను తనిఖీ చేశారు. అనంతరం మహాదేవపురం స్పెషల్ పాఠశాలను సందర్శించి జీఎఫ్ఎల్ఎన్, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పట్టణం లోని మహబూబ్‌నగర్ ఉర్దూ జిల్లా పరిషత్ హైస్కూల్ ను తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్‌లు పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. వారివెంట డీవైఈఓ పీపీ నరసింహారావు, ఎంఈఓలు కె.సుబ్బారెడ్డి, ఎంఎన్ కె శర్మ, సీఆర్పీ రమణారెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నారాయణస్వామి దేవస్థానంలో

# ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో సోమవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ సమక్షంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచే ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగింది. ఆలయ వేద పండితులు మంకాల శివప్రసాద్ శర్మతో పాటు అర్చక బృందం వేద పారాయణంతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పుట్ట మట్టి తీసుకొని వచ్చారు అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగ్రవ్యప్రాసన, రుత్విగ్వరణం, రక్షాబంధనం, కలశ స్థాపన, నవగ్రహ మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన వంటి పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి లక్ష్మీ గణపతి, మహానారాయణ, రుద్ర హవనపూర్వక మహామృత్యుంజయ హోమములు నిర్వహించగా, లఘుపూర్ణహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు మరోసారి వేద పారాయణం నిర్వహించగా, మృతిక సంగాహరణ, దీక్ష హోమములు ఘనంగా సాగాయి. దీక్ష హోమాల్లో పాల్గొన్న భక్తులు నారాయణస్వామి నామస్మరణతో పరవశించగా, ఆలయ పరిసరాలు పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయారు ఈ సందర్భంగా ఈవో గిరిరాజు నరసింహ బాబు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శనాలు పూజలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లాలో ఎమ్మార్పీఎస్‌ను పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ పిలుపు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ఎస్సీ వర్గీకరణ సాధకుడు భారతరత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నూతన మార్కాపురం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ నూతన జిల్లాలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో వర్గీకరణ ఫలాలను పొందే విధంగా తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకుంటూ ఎమ్మార్పీఎస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. కొన్ని రోజుల్లో భారీ సభను ఏర్పాటు చేసి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన మందకృష్ణ మాదిగ ఆచరణకు అనుగుణంగా కార్యకర్తలు ముందుకు కొనసాగాలని, ఈ మధ్యకాలంలో కొంతమంది కుప్పిగంతులు వేస్తూ వారే వర్గీకరణ సాధించినట్టు ప్రగల్బాలు పలుకుతున్నారని తెలిపారు. దేశం మొత్తం గర్వించే నాయకుడిగా వర్గీకరణ సాధించిన యోధుడుగా మందకృష్ణ మాదిగకు జాతీయ స్థాయిలో ఎందరో అతిరథులు అభినందించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మార్కాపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్ పటిష్టంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజలలో మమేకమై ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు పందిటి కాశీ రావు, గిద్దలూరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ దేవ ప్రభాకర్, గిద్దలూరు ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి చల్లగాలి విజయ్ కుమార్, కొమ్మునూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి గర్నేపూడి వినయ్ కుమార్, కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జి రావినూతల కోటయ్య, కిషోర్, గూడూరు శేఖర్, దాని యేలు, రాజేష్, యోహాను, కిరణ్, మల్లికార్జున్, శ్యామ్, నగేష్, సన్నీ,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిగా విజయలక్ష్మి

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 9**



రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిగా బెల్లంకొండ విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యవర్గం ప్రకటించింది. ప్రస్తుతం బెల్లంకొండ విజయలక్ష్మి ప్రకాశం జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. బిజెపి పార్టీ పట్ల ఆమె చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆమెను కీలకమైన పదవిలో నియమించడం జరిగింది. విజయలక్ష్మి వ్యక్తిగతంగా బెల్లంకొండ విద్యా సంస్థల సి ఈ ఓ గా వ్యవహరిస్తూ, వ్యాపారవేత్తగా కొనసాగుతున్నారు. అలాగే ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేసి విజయం సాధించిన పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విజయాలకు విజయలక్ష్మి గట్టి కృషి చేశారు. అలాగే అమరావతి ఫౌండేషన్ ఏర్పాటు చేసి రచయితలను ప్రోత్సహించి సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు ప్రచురించేందుకు కృషి చేశారు. విద్యా, సాహిత్య, కళ, సాంస్కృతిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్న విజయలక్ష్మిని కీలకమైన పార్టీ పదవి లభించడం పట్ల పలువురు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ నుండి ప్రతిష్టాత్మక పురస్కారం




**పామూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 9**

వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కడప నగరంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు అన్సారీ , రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ సాహెబ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేశారు. సమాజ సేవ, మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సంక్షేమ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని సత్కరించారు. ముఖ్యంగా సౌత్ ఇండియా అడ్వైజర్ సయ్యద్ నజీర్, రషీద్ బాషా, ఆదినారాయణ, శ్రీధర్ లను అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అన్సారీ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ సాహెబ్ మాట్లాడుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు. నిర్వాహకులు అవార్డు గ్రహీతలను అభినంది. భవిష్యత్తులో మరింత సేవ చేయాలని వారు ఆకాన్షించారు.

# జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

### జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు





**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 9**

జిల్లాలో ప్రజా సమస్యలను అర్థవంతరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అధికారు లను ఆదేశించారు. సోమవారం మార్కాపురంలోని కలెక్టర్ కార్యాలయం లో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకుసంబంధించిన అర్జీలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మిగతా సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే సమస్యల పరిష్కారాలు ఓ కొలిక్కి వస్తా యన్నారు. సమస్యలపై వచ్చే ఆర్జీదారులను పదేపదే కార్యాలయాలకు తిప్పకుండా ఉండేందుకు అధికారులు ప్రత్యేక చొరవచూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్చార్జి ఆర్డీఓ ఎస్ జాన్సన్, కనిగిరి డిఏఓ డి. బాలాజీ, మార్కాపురం డీఏఓ డి. రవీంద్రారెడ్డి, ఇతర అన్ని శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# శివ స్వాములకు భోజనం వాటర్ బాటిల్స్ అందజేత





**మార్కాపురం ఆర్ .సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 9**

మార్కాపురం పట్టణానికి చెందిన కేఎల్ .నారాయణ ఆధ్వర్యంలో శ్రీశైలం కు కాలినడక వెళ్లే శివ స్వాములకు భోజనము వాటర్ బాటిల్స్ అందజేశారు. స్వామివారి మొక్కులు తీర్చుకునేందుకు కాలినడకన వెళుతున్న భక్తులకు వారు అందించారు. ఈ సందర్భంగా కేఎల్ నారాయణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా తన వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. భక్తిశ్రద్ధలతో ఎంతో నమ్మకంతో స్వామి వారిని చేరుకోవడానికి కాలినలికన వస్తున్న భక్తులకు దారి మధ్యలో భోజనం, వాటర్ బాటిల్స్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో శాసనాల రవి కిరణ్. రంగస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు



**పెన్ పవర్ పామూరు ఫిబ్రవరి 9**

మండలంలో విద్యుత్, విజిలెన్స్అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సోమవారం ప్రకాశం డి.పి.ఈ, ఈ.ఈ. హేమావతి, కనిగిరి ఈ.ఈ. ఆర్ ఉమాకాంత్, కనిగిరి డి.ఈ.ఈ, ఓ.ఎస్.డి. పి సునీల్ కుమార్, పామూరు డి.ఈ. ఈ, ఓ.ఎస్.డి. డివి కృష్ణారెడ్డి 30 బృందాలుగా ఏర్పడి అక్రమ విద్యుత్ వాడకంపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా 807 సర్వీసులను తనిఖీలు నిర్వహించి, 37 సర్వీస్ల పైన వివిధ అంశాల పైన కేసులు నమోదు చేసి, నాలుగు లక్షల అరవై ఏడు వేల రూపాయల జరిమానాలు విధించినట్లు డి.పి.ఈ, ఈ.ఈ. హేమావతి తెలిపారు. ఈ దాడులలో విజిలెన్స్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టి పొలాలకు దూసుకెళ్లిన లారీ

## ఆటో డ్రైవర్ ,ప్రయాణికులకు స్వల్ప గాయాలు

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 9**

అతివేగంగా వస్తున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టి పొలాల్లోకి దూసుకెళ్లిన సంఘటన సోమవారం ఉదయం కొమరోలు మండలం అల్లినగరం గ్రామ సమీపంలోని గోల్కొండ బ్రదర్స్ పొలాల వద్ద జరిగింది. మార్కాపురం జిల్లా కంభం వైపు నుంచి వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల వైపు వేగంగా వెళుతున్న లారీ అల్లినగరం గ్రామ సమీపంలోని గోల్కొండ బ్రదర్స్ పొలాల వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొన్నది .ఆ సంఘటనలో అదుపు తప్పిన లారీ రోడ్డు మార్జిన్ లో ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది .రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆటో డ్రైవర్, ప్రయాణికులను గిద్దలూరు ఆసుపత్రికి తరలించగా అక్కడ వారు చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం. లారీ డ్రైవర్ లారీని వదిలి పారిపోయాడని అల్లినగరం గ్రామస్తులు చెప్పారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై కొమరోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దువా చేయండి

- హజ్ యాత్రకు వెళ్ళు హాజీలకు ఎమ్మెల్యే దామచర్ల వినతి
- హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం
- పాల్గొన్న రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హస్సన్ బాషా,మేయర్ గంగాడ సుజాత,ఒడా చైర్మన్ షేక్ రియాజ్

**ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ముస్లింలకు అత్యంత పవిత్రమైన హజ్ యాత్రకు మక్కా వెళ్తున్న యాత్రికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కొరకు దువా (ప్రార్ధన) చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు హజ్ యాత్రికులను కోరారు. 2026 సంవత్సరానికి గాను ప్రకాశం జిల్లా నుండి ఎంపిక చేయబడిన హజ్ యాత్రకు వెళ్ళు 60 మంది యాత్రికులకు సోమవారం ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ లో మెడికల్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ క్యాంపును రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా నుండి ఎంపిక కాబడిన 60 మంది హజాత్రికులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, యాత్రికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రతి ఒక్కరు ప్రభుత్వం వారు సూచించిన విధంగా వాక్సినేషన్ తప్పనిసరిగా వేసుకొని ఆనందంగా హజ్ యాత్రను పూర్తి చేయాలని వారు అభిలషించారు. కూటమి ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, హజ్ యాత్రకు వెళ్లే



యాత్రికుల కొరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష రూపాయలు సబ్సిడీని హాజీలకు అందజేయడం అందులో భాగమన్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ముస్లిం సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలను ఆయన వివరించారు. రాష్ట్ర కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ భాష మాట్లాడుతూ హజ్ యాత్రకు



హాజీలు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని చెప్పారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మికులు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన వివరించారు ఆధ్యాత్మికలు మొక్కలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధను కూలంకషంగా అవగాహన కల్పించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంలో 32 ఫిర్యాదులు





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించుటయే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మేరకు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజుతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను సవివరంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి సత్వర పరిష్కారం అందిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ, అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సర్కిల్ అధికారులు, సబ్–డివిజన్ అధికారులకు బదిలీ చేసి, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిలో నడవలేని స్థితిలో ఉన్న బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయం అందించి, వారు స్వేచ్ఛగా తమ సమస్యలను తెలియజేసేలా ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలు తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్–డివిజన్ కార్యాలయాలలో కూడా అందచేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతకం సిఐ అస్సాం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ఫలితాలలో ప్రతిభ కనపరచి డిఎస్పి పోస్టుకు ఎంపికైన రిజ్వానాను అభినందించిన గోల్కొండ బ్రదర్స్

**బూరుగమానుపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి రోశయ్య మనుమరాలు రిజ్వానాకు అభినందనల వెల్లువ.**

**నాన్న ,పెదనాన్నలు, బాబాయిలు, అన్నయ్యలను స్ఫూర్తిగా తీసుకున్న రిజ్వానా.**

**చెరుకూరి రోశయ్య కుటుంబంలో అనేకమంది పోలీసు ఉద్యోగులే.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 9**

మార్కాపురం వైఎస్ఆర్ కడప జిల్లాల సరిహద్దులో ఉన్న బూరుగమానుపల్లే గ్రామానికి చెందిన చెరుకూరి రోశయ్య మనవరాలు రిజ్వాన గ్రూప్ 1 పరీక్షా ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి డీఎస్పీ పోస్టుకు ఎంపికైంది. బూరుగమానుపల్లి గ్రామానికి గ్రామ పెద్దగా వ్యవహరిస్తున్న చెరుకూరి రోశయ్య కుమారులు మనుమళ్లు పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్ గా, ఎస్సై ,సిఐలుగా పనిచేస్తున్నారు .వారి కుమారులు కూడా పోలీస్ శాఖ లోనే ఉద్యోగాలు సాధించి పోలీస్ శాఖకు వన్నె తెస్తున్నారు. కాగా రోశయ్య మూడవ కుమారుడు హుస్సేనయ్య ఒంగోలులో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. ఆయన కుమార్తె రిజ్వానా తమ పెదనాన్నలు, బాబాయిలు, అన్నయ్యలను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగం పొందాలని కలలు కన్నది, మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం సూక్తి కలలు కనండి, వాటిని సహకారం చేసుకోండి అనే సూక్తిని అక్షర నిజం చేయాలనే పట్టుదలతో రిజ్వానా కృషి పట్టుదలతో తన లక్ష సాధన వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగింది. తన ప్రయాణంలో విజయం సాధించింది. రిజ్వానా గ్రూప్ 1పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి డిఎస్పీ పోస్టుకు ఎంపికైంది. దీనితో చెరుకూరి రోశయ్య కుటుంబంలో ఆనందాలకు అవధులు లేవు. ఆకాశమే హద్దుగా చెరుకూరి రోశయ్య కుటుంబం ఆనందో త్సవాలలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులు, ఆ గ్రామ పెద్దలు, కులమతాలకు అతీతంగా అందరూ రిజ్వానాను అభినందనలతో ముంచెత్తారు. డీఎస్పీ పోస్టుకి ఎంపికై తమ కుటుంబానికి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టిన రిజ్వానా ను అభినందిస్తూ చెరుకూరి రోశయ్య కుటుంబ సభ్యులు సోమవారం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు .చెరుకూరి రోశయ్య కుటుంబంతో అల్లీనగరం గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ కు చాలాకాలంగా ఆత్మీయత, విడదీయరాని అనుబంధం ఉన్నది . దీనితో చెరుకూరి రోశయ్య ఆహ్వానం మేరకు అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ చాంద్ బాషా ,అబ్దుల్ సత్తార్, అబ్దుల్ సుభాన్, నాయబ్ రసూల్ ,రహమతుల్లా, మజీద్, మహబూబ్ సుభాని, బడే మియా, గఫూర్ ,జిలాని ,రసూల్, మెకానిక్, రసూల్ రఫీ పాటు అల్లినగరం గ్రామానికి చెందిన పలువురు సోమవారం బూరుగమాను పల్లి గ్రామానికి వెళ్లి డీఎస్పీ పోస్టుకు ఎంపికైన చెరుకూరి రిజ్వానాను శాలువాలతో సన్మానించి అభినందించారు . తమ ఆహ్వానం మేరకు విందుకు హాజరై రిజ్వానాను అభినందించిన గోల్కొండ బ్రదర్స్ కు చెరుకూరి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# స్ప్రింగ్ బోర్డు స్కూలు విద్యార్థుల హవా


**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 9**

ఒంగోలు లో జరిగిన మూడవ ప్రకాశం బాలోత్సవం కార్యక్రమంలో అద్భుత ప్రదర్శన ప్రదర్శించి స్ప్రింగ్ బోర్డు స్కూలు విద్యార్థులు. ఈ కార్యక్రమంలో సీనియర్స్ కేటగిరీ లో వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి ,ఉర్దూ వక్తృత్వ పోటీలో రెండవ బహుమతి సాధించిన షేక్ అస్మా తబస్సుమ్ , జూనియర్స్ కేటగిరీలో వ్యాస రచన పోటీలో రెండవ బహుమతి సాధించిన నేహా ను పాఠశాల కరెస్పాండెంట్ డా. జె వి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటాలని అన్నారు. జిల్లాలోని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# తుంగోడు ఘాట్ రోడ్డు లోయలో కారు బోల్తాపడి ఒకరు మృతి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

సిఎస్పురం మండలం తుంగుడు ఘాటు రోడ్డులో కారు లోయలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన ఆలస్యంగావెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ కథనం ప్రకారం ప్రకాశం జిల్లా కురిచేడు మండలానికి చెందిన విష్ణు భార్గవ్(25)) అనంతపురం జిల్లాలో ఒక దేవస్థానంలో పూజారిగా పనిచేస్తూ గత నెల 17వ తేదీ బేస్తవారిపేట మండలం కోనపల్లిలో సంక్రాంతి పండుగ జరుగు తిరుమలనాథ స్వామి తిరుణాలకు వాళ్ళ కోనపల్లి వెళ్లి తిరిగి సిఎస్పురం మండలం పెదగోగులపల్లి వస్తుండగా మార్గమధ్యంలో తుంగుడు ఘాట్ రోడ్లో కారు అదుపుతప్పిలోయలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

# మాలకొండయ్య పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించిన గంగసాని హుస్సేన్ రెడ్డి




**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

మండలంలోని కోడిగుంపల గ్రామం ఎస్సీ కాలానికి చెందిన వైసిపి కార్యకర్త కొడవటికంటి మాలకొండయ్య 55 సం. కొంత కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వైసిపి మండలం అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సోమవారం మాలకొండయ్య పార్థివ దేహానికి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఓదార్చి, కొంత హార్దిక సహాయం అందజేశారు. వారి తోపాటు సిహెచ్. రమణయ్య, యం. మాధవ, భీమవరపు మాల్యాద్రి, బ్రింగి వెంకటేశ్వర్లు, కే. ఏసు రత్నం, ఎస్. ఆనందరావు, కే. యేబు, ఏలీయా, కే. యాకోబు, ఎస్. దానియేలు, కే. చిన్న, కే. రత్తయ్య, కే. ఆశీర్వాదం, ఎస్. సుమన్, సురేష్, రమేష్ , రాజేష్ , బాబు, ఎస్. వక్రియ్య నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

## - దద్దాల, గంగసాని లక్ష్మి, హుస్సేన్ రెడ్డి





**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

వైఎస్సార్‌సీపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ భరోసా ఇచ్చారు. పామూరు మండలం మోపాడు గ్రామంలో నిర్వహించిన పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ రచ్చబండ సమావేశంలో దద్దాల నారాయణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ని గ్రామస్థాయిలో పటిష్టం చేసేందుకు అందరం కలిసి పని చేద్దామని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు ఒక తాటిపై ఉండి అందరి ఆమోదంతో కమిటీలు ఏర్పాట్లు చేసుకున్నట్లయితే పార్టీ మరింత బలపడుతుందన్నారు. కమిటీలలో నియమితులైన అందరికీ పార్టీ గుర్తింపు కార్డుల అందజేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. జగనన్న అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించామని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఎక్కడా లేదని దద్దాల విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రజలకు సంపూర్ణంగా పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా, జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకోవడానికి, కనిగిరిలో వైసిపి పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడవద్దని, అండగా ఉంటామన్నరు. అందరమూ కలిసి అహర్నిశలు పనిచేసి రాబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రి గా, ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను అండగా నిలబడి ఎమ్మెల్యేగా గెలుపించుకుందామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, ఎలిక అచ్చయ్య, శ్రీరామ శ్రీనివాసులు, మన్నెం మాధవ, పుట్లూరి రవీంద్రరెడ్డి, కోట సుధాకర్ రెడ్డి, బొట్ల హజరత్ రావు, బోయల్ల తిరుపతిరెడ్డి, సంగు రవాణారెడ్డి, షేక్ నాగూర్ బాష, కొత్తపల్లి నాయబ్ రసూల్, బోయల్ల మాధవ రెడ్డి, పాలకొండ హాజరత్ రెడ్డి, బోయల్ల మల్లికార్జున్, పాతపాటి మధు, పాలకొండు నాగేశ్వరరెడ్డి, బోయల్ల సురేష్ దండు సుధాకర్, కల్లూరి జగన్, దండు నారాయణ రెడ్డి,బొట్ల హాజరత్, గాజులపల్లి బాబు, మూలే కోటిరెడ్డి, మాలకొండ రెడ్డి, పేరం కొండారెడ్డి, సవరం వెంగయ్య, వాకమల్ల ప్రసాద్, కల్లూరి జయరాం, దండు రఘురామిరెడ్డి, షైక్ నాయబ్ రసూల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకోట తిరుపాలు ను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దద్దాల, గంగసాని



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

మండలం వగ్గంపల్లి పంచాయతీ పార్టీ కార్యకర్త కొత్తకోట తిరుపాలు ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలు విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారితో పాటు పార్టీ జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,ఎలిక అచ్చయ్య, శ్రీరామ శ్రీనివాసులు, రెక్కల వెంకటేశ్వర్లు, మన్నెం మాధవ, పుట్లూరి రవీంద్రరెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, పోలంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కొత్తకోట మహేంద్ర, కొత్తకోట నరేంద్ర, పూనూరి దయానందం, గంధం రమేష్, గంధం చిన్న, షేక్ మహబూబ్ సాహెబ్, షేక్ నాయబ్ రసూల్, పుట్లూరి విష్ణువర్ధన్ రెడ్డి, పుట్లూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, పుట్లూరి మాలకొండయ్య, పుట్లూరి విజయభాస్కర్, బాలేబోయిన మాల్యాద్రి, బాలేబోయిన మాలకొండరాయుడు,అంబటి నాగిరెడ్డి, గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీను, మద్దూలూరి మహేష్, రెక్కల సాయి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ బడే, షేక్ ఆరీఫ్, డబ్బుకోట్టు వెంకటేశ్వర్లు, తాతపూడి జయరావు, షేక్ నాయబ్ రసూల్, గంధం ఏలీయాజర్, పాలేటి కటాక్ష్యం, గంధం ఏసురత్నం, షేక్ చాంద్ బాష, బత్తుల దుర్గయ్య, రాగిపిండి తిరుపతయ్య, రాగిపిండి హరినారాయణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన కదిరి పార్థసారథి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య ను సోమవారం హైదరాబాద్ లోని అయన నివాసంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ ఉకరెస్పాండంట్ కదిరి పార్ధసారధి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కదిరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు నూతన గృహప్రవేశ ఆహ్వానం

### కనిగిరి వాణిజ్య విభాగ అధ్యక్షుడు పందిటి హరీష్



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు, కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు పందిటి హరీష్ ఈనెల 21వ తేదీ నూతన గృహప్రవేశంకు ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పామూరు టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మానవత సంస్థ సభ్యులు



**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9**

పట్టణంలోని సీతారామునితోట నాలుగో వీధిలో నివాసముంటున్న దర్శికుంట్ల నాగేశ్వరరావు ఒక హోటల్లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా కుటుంబం అతలాకుతులమైపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మానవత సంస్థ సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శి తూదేడ్డి వెంకటేశ్వర రావు, మెడబలిమి ముసలయ్య, బిఎస్. రంగారెడ్డి కోటవెంకట కృష్ణారెడ్డి, కోడూరి ప్రభాకరరావు లు నాగేశ్వరరావు కుటుంబానికి మట్టి ఖర్చులు కొరకు రూ 5.000 లు ఆర్థిక సహాయం అందజేశారు.

## కొమరోలు యూనియన్ బ్యాంకుకు బెస్ట్ రికవరీ అవార్డు

### యూనియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ భాస్కరరావు నుంచి అవార్డు అందుకున్న కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్. పలువురి అభినందనలు.







**కొమరోలు పెన్ పవర్ మార్చి 9**

ఎన్ పి ఏ రుణాల రికవరీలో ఉత్సాహం చూపి బ్యాంకు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న కొమరోలు యూనియన్ బ్యాంకుకు బెస్ట్ రికవరీ అవార్డు లభించింది. ఆ మేరకు ఒంగోలులో యూనియన్ బ్యాంకు రీజినల్ స్థాయి బ్యాంకు మేనేజర్ల సమీక్ష సమావేశంలో కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ కు యూనియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు బెస్ట్ రికవరీ అవార్డు అందించి అభినందించారు. కొమరోలు లోని యూనియన్ బ్యాంకు ఈ ఏడాది 175 కోట్ల మేర బిజినెస్ చేసింది. కాగా ఈ ఏడాది 123 కోట్ల రూపాయల మేర రుణాలు మంజూరు చేశారు. 52 కోట్ల మేర డిపాజిట్స్ సేకరించారు. అయితే బ్యాంకులో ఎన్ పి ఏ రుణ బకాయిలు కోటి 50 లక్షల వరకు ఉండగా ,వాటిల్లో బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ తమ సిబ్బంది సహకారంతో బ్యాంకు ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలో 21 లక్షల రూపాయల మేర రికవరీ చేసి 435% లక్ష్యాన్ని సాధించారు. అందుకు స్పందించి హర్షం వ్యక్తం చేసిన యూనియన్ జోనల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ కు బెస్ట్ రికవరీ అవార్డు అందించి అభినందించారు. తమ బ్యాంకుకు బెస్ట్ రికవరీ అవార్డు లభించటం తమకు ఎంతో సంతోషంగా ఉన్నదని, ఈ లక్ష్యాన్ని బ్యాంకు సిబ్బంది సహకారంతో సాధించగలిగానని బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫరూక్ పెన్ పవర్ ప్రతినిధితో ఆనందోత్సవాలను పంచుకున్నారు. బ్యాంకు ఖాతాదారులు, డిపాజిట్ దారులు, రుణ గ్రస్తులు బ్యాంకు సిబ్బంది సహకారంతో బ్యాంకు ను మరింత అభివృద్ధి పధం లో నడిపేందుకు కృషి చేస్తానని ఫారుక్ తెలిపారు.

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి.

### 200 రోజులు పనిదినాలు కల్పించాలి -ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి.

### వంద రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకములో చూపెట్టిన విధంగా పనిముట్లను ఇవ్వాలి



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

ఉపాధి కూలీలకు నష్టం చేసే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. మండల కేంద్రమైన పామూరులోని ఉపాధి హామీ కార్యాలయం దగ్గర సోమవారం సిపిఐ నాయకుల అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏపీవో మాలాద్రి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలి. ఉపాధి హామీని వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు అనుసంధానం చేయరాదు. కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి. పని అడిగిన వారికి 200 రోజులు పనిదినాలు కల్పించాలి. రోజు కూలి 700/- రూపాయలు ఇవ్వాలి. వేతనాల చెల్లింపులు అలస్యం అయితే వడ్డీతో చెల్లించాలి. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి. ప్రతి గ్రూపుకు పని కల్పించాలి. పని కల్పించకపోతే ఉపాధి భృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి 12 వేల రూపాయలు అందించాలి. ఉపాధి హామీలో యంత్రాలను, కాంట్రాక్టర్లను నిషేధించాలి. 100 రోజులు పని పూర్తిచేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చూపెట్టిన విధంగా పనిముట్లు ఇవ్వాలి. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి. మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు 5 రూపాయలు పారితోషికం ఇవ్వాలి. చేసిన పనికి పే స్లిప్పులు ఇవ్వాలి. పోస్టాఫీస్ ద్వారా వారంలో బిల్లులు చెల్లించాలి. పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలి. వడదెబ్బపాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలి. ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలి. వారికి కుటుంబ జీవనం నిమిత్తం నెల నెలా సక్రమంగా జీతాలు చెల్లించాలి వారు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి మస్తాన్ రావు , వజ్రాల సుబ్బారావు, ఇర్రి రమణారెడ్డి, సూరిబాబు, మహేష్, షేక్. నాయబ్ రసూల్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కాపురం జిల్లా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రబ్బానీ

**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

మార్కాపురం జిల్లా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రబ్బానీ ఢిల్లీ అసోసియేషన్ నియమించింది. ఈ సందర్భంగా ఆయనకు అధికారిక నియామక పత్రం అందజేశారు. షేక్ అబ్దుల్ రబ్బానీ మాజీ సైనికుడిగా దేశ సేవలో కీలక పాత్ర పోషించారు. అలాగే గతంలో ప్రకాశం జిల్లా మాజీ సైనికుల సంఘం జనరల్ సెక్రటరీగా, అర్ధవీడు మండలం మైనారిటీ సంఘం నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారు. ప్రజాసేవలో ఆయన అనుభవం, నిబద్ధతను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారని ఢిల్లీ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ నియామకం ద్వారా జిల్లా స్థాయిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైఎస్సార్‌సీపీ పునర్నిర్మాణమే లక్ష్యం- దద్దాల, గంగసాని.





**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9**

క్షేత్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం కావాలన్నా, సంస్థాగతంగా పార్టీ పునర్నిర్మాణం జరగాలన్నా గ్రామ కమిటీలే కీలకమని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మండలం వగ్గంపల్లి పంచాయతిలోని భూమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ కమిటీల ఏర్పాటుపై నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్, మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలతో పాటు,మరో ఏడు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు చంద్రబాబు గుప్పించిన హామీలు ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని దద్దాల నారాయణ ధ్వజంమెత్తారు. చంద్రబాబు మోసాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఇప్పటి నుంచే ముందుకు సాగాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో చేసిన అభివృద్ధి,అమలు చేసిన సంక్షేమ పథకాలను, చంద్రబాబు పాలనతో బేరీజు చేస్తూ ప్రజలకు వివరించాలని దద్దాల నారాయణ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి రెడ్డి, షేక్ చాంద్ బాష, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి, ఎలిక అచ్చయ్య, శ్రీరామ శ్రీనివాసులు, రెక్కల వెంకటేశ్వర్లు, మన్నెం మాధవ, పుట్లూరి రవీంద్రరెడ్డి, పుట్లూరి విష్ణువర్ధన్ రెడ్డి, పుట్లూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, పుట్లూరి మాలకొండయ్య, పుట్లూరి విజయభాస్కర్, బాలేబోయిన మాల్యాద్రి, బాలేబోయిన మాలకొండరాయుడు, అంబటి నాగిరెడ్డి, గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీను, మద్దూలూరి మహేష్, రెక్కల సాయి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ బడే, షేక్ ఆరీఫ్, డబ్బుకోట్టు వెంకటేశ్వర్లు, తాతపూడి జయరావు, షేక్ నాయబ్ రసూల్, గంధం ఏలీయాజర్, పాలేటి కటాక్ష్యం, గంధం ఏసురత్నం, బత్తుల దుర్గయ్య, రాగిపిండి తిరుపతయ్య, రాగిపిండి హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తవ్వా సాగర్ రెడ్డి.

**పామూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 9**

చెన్నైలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు మండలం రేగి చెట్లపల్లె వైసిపి యువ నాయకులు తవ్వ సాగర్ రెడ్డి కలిశారు.



# ప్రేక్షకాదరణలో ఫుట్‌బాల్ కింగ్.. రెండో స్థానంలో క్రికెట్

**ప్రేక్షకాదరణలో ఫిఫా ప్రపంచకప్ ఫైనల్‌దే అగ్రస్థానం**

**150 కోట్ల వీక్షణలతో ఫుట్‌బాల్ తిరుగులేని ఆధిపత్యం**

**రెండో స్థానంలో క్రికెట్ ప్రపంచకప్.. నాలుగో స్థానానికి పడిపోయిన సూపర్ బౌల్**

**డిజిటల్ వీక్షణలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న ఐపీఎల్**

**అమెరికాలో సూపర్ బౌల్‌కు క్రేజ్ ఉన్నా.. ప్రపంచవ్యాప్తంగా వెనుకంజ**




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి ఏటా అమెరికాలో జరిగే సూపర్ బౌల్ ఈవెంట్ రాగానే, సోషల్ మీడియాలో ఓ పెద్ద చర్చ మొదలవుతుంది.
ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడా ఈవెంట్ ఇదేనంటూ పాశ్చాత్య అభిమానులు వాదిస్తుంటారు. కానీ, వాస్తవ లెక్కలు చూస్తే ఈ వాదనలో వాస్తవం లేదని స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఫుట్‌బాల్ (సాకర్) తిరుగులేని రాజుగా నిలుస్తుండగా, డిజిటల్ వీక్షణలో క్రికెట్ వేగంగా దూసుకొస్తోంది. అమెరికాలో సూపర్ బౌల్‌కు ఎంత క్రేజ్ ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్త ప్రేక్షకాదరణలో దాని స్థానం చాలా వెనుక ఉంది.

**ఫిఫా ప్రపంచకప్.. తిరుగులేని ఆధిపత్యం**

ప్రపంచంలో అత్యధిక మంది చూసిన ఫైనల్స్‌లో ఫిఫా ప్రపంచకప్‌దే అగ్రస్థానం. 2022లో ఖతార్ వేదికగా అర్జెంటీనా, ఫ్రాన్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 150 కోట్ల మంది వీక్షించారు. ఫిఫా అధికారిక లెక్కల ప్రకారమే ఈ సంఖ్య నమోదైంది. యూరప్, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో ఏకకాలంలో ఇంత భారీ సంఖ్యలో వీక్షకులను ఆకట్టుకున్న ఏకైక ఈవెంట్ ఇదే.

**రెండో స్థానంలో క్రికెట్ ప్రపంచకప్**

ఫిఫా ప్రపంచకప్ స్థాయిలో కాకపోయినా, అత్యధిక వీక్షకులను సంపాదించుకున్న రెండో అతిపెద్ద ఈవెంట్‌గా క్రికెట్ ప్రపంచకప్ నిలిచింది. 2023లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఫైనల్‌ను సుమారు 50 కోట్ల మంది చూశారని ఐసీసీ, దాని అధికారిక ప్రసార భాగస్వాములు అంచనా వేశాయి. ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లోని అపారమైన జనాభా ఈ సంఖ్యకు కారణమైంది. బార్క్ (దీూ=జ) డేటా ప్రకారం కేవలం భారత్‌లోనే డిస్నీ స్టార్ నెట్‌వర్క్‌పై ఈ మ్యాచ్‌కు 422 బిలియన్ల వీక్షణ నిమిషాలు నమోదయ్యాయి.

**ఐపీఎల్, సూపర్ బౌల్ స్థానం ఎక్కడ?**

ఇక, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కేవలం దేశీయ లీగ్‌గా పరిమితం కాలేదు. 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన ఫైనల్‌ను టీవీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో కలిపి దాదాపు 30 కోట్ల మంది వీక్షించారు. ఇది ప్రపంచంలోనే అత్యధికంగా వీక్షించిన టీ20 మ్యాచ్‌గా నిలిచింది.
మరోవైపు 2025లో ఫిలడెల్ఫియా ఈగల్స్, కాన్సాస్ సిటీ చీఫ్స్ మధ్య జరిగిన సూపర్ బౌల్ ఫైనల్ అమెరికన్ టెలివిజన్‌లో రికార్డులు సృష్టించింది. కానీ, ప్రపంచవ్యాప్తంగా దీని వీక్షకుల సంఖ్య 19 కోట్లకు మాత్రమే పరిమితమైంది. ఇందులో 12.7 కోట్లు అమెరికా నుంచే ఉండగా, అంతర్జాతీయ వీక్షకులు 6.2 కోట్లు మాత్రమే. వాణిజ్యపరంగా, ప్రకటనల పరంగా సూపర్ బౌల్ బంగారు గని అయినప్పటికీ, ప్రపంచ ప్రేక్షకాదరణలో మాత్రం ఫుట్‌బాల్, క్రికెట్‌ల కంటే చాలా వెనుకబడి ఉంది.

# ప్రపంచకప్‌లో మ్యాచ్ వదులుకుంటారా?.. గంగూలీ

**టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించిన పాకిస్థాన్**

**పాక్ నిర్ణయం విస్మయానికి గురి చేసిందన్న గంగూలీ**

**ప్రపంచకప్‌లో ప్రతీ పాయింట్ కీలకమని గంగూలీ వ్యాఖ్య**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించాలన్న పాకిస్థాన్ నిర్ణయంపై బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఈ నెల 15న కొలంబో వేదికగా ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా, పాక్ ఈ నిర్ణయం తీసుకోవడం తనను విస్మయానికి గురి చేసిందని ఆయన అన్నాడు.ఆదివారం విలేకరులతో మాట్లాడిన గంగూలీ.. "ప్రపంచకప్ నుంచి ఎందుకు తప్పుకుంటున్నారు? ఎలాగూ వాళ్లు శ్రీలంకలోనే ఆడుతున్నారు. పాకిస్థాన్ ఇలా వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది. ప్రపంచకప్ లాంటి టోర్నీలో ప్రతీ పాయింట్ ఎంతో ముఖ్యం" అని స్పష్టం చేశాడు. తటస్థ వేదికపై మ్యాచ్ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఆడకపోవడాన్ని దాదా తప్పుబట్టాడు.ఈ టోర్నమెంట్ కోసం భారత్‌కు వెళ్లకూడదని బంగ్లాదేశ్ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా, టీమిండియాతో తమ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్.. గ్రూప్-ఏలో ఉంది. ఇదే గ్రూపులో పాకిస్థాన్‌తో పాటు నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ జట్లు కూడా ఉన్నాయి.

# రంగంలోకి దిగిన ఐసీసీ.. భారత్‌తో మ్యాచ్‌పై 24 గంటల్లో పీసీబీ నిర్ణయం




**లాహోర్‌లో ఐసీసీ, పీసీబీ అధికారుల మధ్య 5 గంటలకు పైగా చర్చలు**

**పాక్ ప్రభుత్వంతో సంప్రదించిన తర్వాతే తుది నిర్ణయం**

**ఈ చర్చల్లో పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచిన బంగ్లాదేశ్**

**ఈ నెల 15న జరగనున్న హై-వోల్టేజ్ మ్యాచ్‌పై వీడని అనిశ్చితి**

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే ప్రతిపాదనపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన వైఖరిని రాబోయే 24 గంటల్లో స్పష్టం చేయనున్నట్లు తెలుస్తోంది. లాహోర్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఉన్నతాధికారులతో పీసీబీ సుదీర్ఘంగా జరిపిన సమావేశం అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 15న జరగనున్న ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌పై నెలకొన్న అనిశ్చితి ప్రపంచ క్రికెట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖ్వాజా, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాంతో కలిసి పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఐదు గంటలకు పైగా చర్చలు జరిపారు. టోర్నమెంట్‌కే తలమానికమైన మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకోవడంతో సమస్యను త్వరగా పరిష్కరించాలని ఐసీసీ భావిస్తోంది. తుది నిర్ణయం తీసుకునే ముందు తమ దేశ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించాలని పీసీబీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈరోజు నఖ్వీ మీడియా సమావేశంలో మాట్లాడే అవకాశం ఉందని, త్వరలోనే స్పష్టత వస్తుందని అంచనా వేస్తున్నారు.కొలంబో వేదికగా ఈ నెల 15న భారత్‌తో జరగాల్సిన గ్రూప్ మ్యాచ్ ఆడబోమని ఈ నెల 2న పీసీబీ ప్రకటించడంతో వివాదం మొదలైంది. దీంతో ఐసీసీ రంగంలోకి దిగి అత్యవసరంగా చర్చలు ప్రారంభించింది. ఈ చర్చల్లో బంగ్లాదేశ్ బోర్డు పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ చర్చల్లో పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఒకే వైఖరితో ఉన్నాయని ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది.టోర్నమెంట్ షెడ్యూల్, పాలన, వాణిజ్యపరమైన ఒప్పందాలపై ప్రభావం పడకుండా చూడటమే ఐసీసీ ప్రధాన లక్ష్యంగా ఉంది. మరోవైపు చర్చల్లోని అంశాలను పీసీబీ ఛైర్మన్ నఖ్వీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు వివరించనున్నారు. ఇది కేవలం క్రికెట్‌కే పరిమితమైన అంశం కాదని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.



# 3 నెలల తేడా.. రెండు చిత్రాలతో రౌడీ హీరో.. ఫ్యాన్స్ కి పండగే!



విజయ్ దేవరకొండ అభిమానులకు 2026 నిజంగా ఒక మెమొరబుల్ ఇయర్ కాబోతోంది. తనదైన మేనరిజంతో 'రౌడీ హీరో'గా ముద్ర వేయించుకున్న విజయ్, ఈ ఏడాది కేవలం మూడు నెలల వ్యవధిలోనే రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనున్నారు. భిన్నమైన కథా నేపథ్యాలు, క్రేజీ కాంబినేషన్లతో రాబోతున్న ఈ సినిమాల అప్‌డేట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఏడాదంతా రౌడీ మేనియా కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

**'రణబాలి'తో మళ్ళీ టాక్సీవాలా మ్యాజిక్:**

విజయ్ దేవరకొండ మరియు దర్శకుడు రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్లో గతంలో వచ్చిన 'టాక్సీవాలా' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ కలిసి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో 'రణబాలి' అనే ప్రతిష్టాత్మక సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెరగడానికి మరో ప్రధాన కారణం, ఇందులో విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండటం. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ మరియు టీజర్ యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తూ ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. పక్కా కమర్షియల్ మరియు ప్యాషనేట్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న థియేటర్లలో సందడి చేయనుంది.

**'రౌడీ జనార్ధన'.. రవికిరణ్ కోలా డ్రీమ్ ప్రాజెక్ట్:**

సెప్టెంబర్‌లో రణబాలి అల్లరి ముగియకముందే, డిసెంబర్ నెలలో 'రౌడీ జనార్ధన' సినిమాతో విజయ్ మరోసారి థియేటర్లకు రాబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఇది రవికిరణ్ కోలాకు ఒక డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో, ఆయన ఈ సినిమాను ఒక బ్లాక్ బస్టర్ ప్రామిస్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ కూడా పాన్ ఇండియా స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. రణబాలిలో ఒకలా కనిపిస్తే, రౌడీ జనార్ధనలో విజయ్ పూర్తి వైవిధ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇలా స్వల్ప వ్యవధిలో రెండు విభిన్నమైన పాత్రలతో మెప్పించడం విజయ్ దేవరకొండకే సాధ్యమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

**బాక్సాఫీస్ వద్ద రౌడీ హీరో ప్రభంజనం**

మొత్తానికి 2026లో విజయ్ దేవరకొండ తన సినిమాలతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద జాతర చేయబోతున్నారు. మూడు నెలల గ్యాప్‌లో రెండు భారీ ప్రాజెక్టులను రిలీజ్ చేయడం సాహసమే అయినా, ఆ సినిమాల కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో చిత్ర యూనిట్ ముందుకు వెళ్తోంది. రాహుల్ సంకృత్యన్ మేకింగ్ స్టైల్, రవికిరణ్ కోలా విజన్.. ఈ రెండూ విజయ్ కెరీర్‌కు మరో మైలురాయిగా నిలిచేలా ఉన్నాయి. సెప్టెంబర్ మరియు డిసెంబర్ నెలలు రౌడీ ఫ్యాన్స్‌కు నిజమైన పండగను తీసుకురాబోతున్నాయి. ఈ రెండు చిత్రాలు విజయవంతమైతే విజయ్ దేవరకొండ పాన్ ఇండియా మార్కెట్ మరో స్థాయికి చేరుకోవడం ఖాయం.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com